# ఉగ్ర దాడికి నిరసనగా...

# ఇల్లందు  ముస్లిం సోదరులు ర్యాలీ






-ఇల్లందు( అర్బన్ ఎన్ 45న్యూస్ దొడ్డ రాజు) కశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్ర దాడిని నిరసిస్తూ మృతులకు సంతాపం తెలుపుతూ ఇల్లందు పట్టణ ముస్లిం సోదరులు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు.  ఉగ్రవాదుల దాడిలో మరణించిన అమరవీరులకు సంతాపాన్ని తెలియజేస్తూ ఉగ్రవాదులను వెంటనే కఠినంగా శిక్షించాలని టెర్రరిజం డౌన్ డౌన్ అంటూ హిందూ ముస్లింల ఐక్యత వర్ధిల్లాలి అని నినాదాలు చేస్తూ ఇల్లందు పట్టణంలోని అన్ని మసీదుల నుండి ముస్లిం సోదరులందరూ కలిసి ఆమ్ బజార్లో ఉన్న జామే మసీద్ నుండి జగదాంబ సెంటర్ , పాత బస్టాండ్ వరకు ర్యాలీచేశారు. ఇల్లందు పట్టణ ముస్లిం సోదరులు , ఇల్లందు పట్టణ కాంగ్రెస్, బీఆర్ఎస్, ,సిపిఐ, సిపిఎం పార్టీల రాజకీయ ముస్లిం నాయకులు , ఇల్లందు పట్టణ హిందూ  క్రైస్తవ మత పెద్దలు కలిసి ఈ  ఉగ్రవాద దాడి చేసిన టెర్రరిస్టులను కఠినంగా శిక్షించాలని కోరారు. భారతదేశంలో హిందూ ముస్లిం అంటూ తేడా లేకుండా ఎన్నో దశాబ్దాల నుండి కలిసిమెలిసి ఉంటున్న క్రమంలో ఈ  దాడి చేయడము సరికాదని, ఖబర్దార్ టెర్రరిస్ట్ అంటూ నినాదాలు చేసి ఎన్నటికీ ఎప్పటికీ హిందూ ముస్లింల ఐక్యతను వేరు చేయడము ఎవరి తరం కాదని ముస్లిం మత పెద్దలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నటువంటి హిందూ  క్రైస్తవ మత పెద్దలు ఇల్లందు పట్టణ కాంగ్రెస్,బీఆర్ఎస్, సిపిఐ,సిపిఎం పార్టీల రాజకీయ ముస్లిం నాయకులు పట్టణ ముస్లిం యువకులు పాల్గొని ఈ  కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఇల్లందు పోలీస్ స్టేషన్ ను సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్



-ఇల్లందు( అర్బన్ ఎన్ 45న్యూస్ దొడ్డ రాజు) జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఐపిఎస్ ఇల్లందు పోలీస్ స్టేషన్ ను సందర్శించారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు.అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు సిబ్బందికి పలు సూచనలు చేశారు.పోలీస్ స్టేషన్ కు వచ్చిన భాదితుల సమస్యలను తెలుసుకుని తక్షణమే విచారణ చేపట్టి న్యాయం చేకూరేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని,వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు.అనంతరం పోలీస్ స్టేషన్లో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు.పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు.కంటికి కనపడకుండా ఆన్లైన్ ద్వారా సైబర్ నేరగాళ్లు చేస్తున్న మోసాలను ఎప్పటికప్పుడు ప్రజలకు వివరించేలా కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు.సైబర్ నేరాల బారిన పడకుండా జిల్లా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ విస్తృతస్థాయిలో ప్రచారం చేయాలని తెలిపారు.బెట్టింగ్,గంజాయి రవాణా వంటి అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.

# 139వ,మేడే పోస్టర్ల ఆవిష్కరణ




ఇల్లందు( అర్బన్ ఎన్ 45న్యూస్ దొడ్డ రాజు)139 వ మేడే ను జయప్రదం చేయాలని, మేడే స్ఫూర్తితో పని గంటల పెంపుకు వ్యతిరేకంగా, నాలుగు లేబర్ కోడ్ ల రద్దుకై, లివింగ్ వేతనంకై, పోరాడాలని టి యు సి ఐ జిల్లా కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. శుక్రవారం మేడే పోస్టర్లను స్థానిక చంద్ర కృష్ణమూర్తి పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందు తరాల కార్మిక వర్గం పోరాడి, రక్త తర్పణ చేసి 8 గంటల పని దినం, హక్కులు సౌకర్యాలు సాధిస్తే నేడు కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం కార్మికుల శ్రమను కారు చౌకగా కార్పొరేట్ శక్తులకు దోచిపెట్టడానికి, ఈ దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడానికి కంకణం కట్టుకున్నదని దానిలో భాగంగానే కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చిందని, ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతుందని అన్నారు. ఇలాంటి కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలంటే బలమైన కార్మిక, ప్రజా పోరాటాలే మార్గం అన్నారు. ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా మే డే స్ఫూర్తితో కార్మిక వర్గం ఉద్యమించాలన్నారు. ఈ కార్యక్రమంలో టి యు సి ఐ ఇల్లందు ఏరియా అధ్యక్షులు పాయం వెంకన్న, వీరన్న నాయిని కృష్ణ బోళ్ల సీతారాములు నాయిని కృష్ణ, బండ రాజమ్మ, బోయపోతుల సంజీవ్, బాలాజీ వెంకటేశ్వర్లు, బందారు లక్ష్మి శైలజ కూతాడి పద్మ, కలీం తోకల ఇంకా తదితర కార్మికులు పాల్గొన్నారు

# సింగరేణి ఆధ్వర్యంలో రాజుపేట లో ఉచిత వైద్య శిబిరం"

మణుగూరు ఎన్ 45 న్యూస్ ఏప్రిల్ 25: శనివారం ఉదయం ఏడున్నర గంటలకు మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని రాజుపేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సింగరేణి వైద్య విభాగం , సింగరేణి సేవా సమితి సంయుక్త నిర్వహణలో నిర్వహించనున్న ఉచిత వైద్య శిబిరాన్ని రాజపేట ,పీకే వన్ సెంటర్ ఏరియా ప్రజలు సద్వినియోగపరచుకోవాలని మణుగూరు ఏరియా అధికార ప్రతినిధి అండ్ రమేష్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ సింగరేణి సామాజిక బాధ్యత లో భాగంగా సింగరేణి భూ నిర్వాసితుల ప్రభావిత ,గ్రామాలలో సింగరేణి వైద్య శిబిరాలు నిర్వహిస్తుందని అందులో భాగంగానే రాజుపేట లో కూడా ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని ,సింగరేణి ఏరియా హాస్పిటల్ వైద్యులచే వైద్య నిర్ధాణ పరీక్షలు నిర్వహించి, అవసరం ఉన్నవారికి ఉచితంగా మందులు అందజేస్తున్నట్లు వారు తెలిపారు. సీజనల్ వ్యాధులపై కూడా ప్రజలకు అవగాహన కల్పిస్తారని ఆయన తెలిపారు, ప్రజలు దీన్ని సద్వినియోగపరుచుకోగలరు.

# సప్తగిరి సూపర్ మార్కెట్ వారి ఉచిత మజ్జిగ పంపిణీ"""



మణుగూరు ఎన్ 45 న్యూస్ ఏప్రిల్ 25 ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ... మణుగూరు సప్తగిరి సూపర్ మార్కెట్ వారి ఆధ్వర్యంలో వాహనదారులకు, బాటసారులకు మజ్జిగ పంపిణీ చేస్తున్నారు ,ప్రతి సంవత్సరం ఈ విధంగా సప్తగిరి సూపర్ మార్కెట్ వారు ప్రజల కోసము దాహార్తిని తీరుస్తున్నారు.